కర్నూలు | నంద్యాల
వార్త
25 సెప్టెంబర్ , 2023 సోమవారం పేజీలు 4

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలి

**ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన విజ్ఞప్తి**

**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 26 వ తేదిన జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తో కలిసి రాంభొట్ల దేవాలయము, వినాయక ఘాట్ , జొహరాపురం సమీపంలో కేసీ కెనాల్ గేట్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం నీటి ఎద్దడి ఉండడం వల్ల కేసీ కెనాల్ లో దాదాపు 8 అడుగుల నీరు ఉండేలా నీటిని వదులుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటగా రామ్ బొట్ల దేవాలయంలో ప్రతిష్టించిన విగ్రహాన్ని, ఓల్డ్ టౌన్ నుండి వినాయక. విగ్రహాలు వచ్చే రహదారిని పరిశీలించారు. రహదారి పొడవున ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ కావలసిన విధంగా లైట్లు , త్రాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటూ క్రేన్ల సహాయంతో నిమజ్జన కార్యక్రమము వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి 120 మంది గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్ లను ఘాట్ వద్ద ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని అదేశించారు. కేసి కెనాల్ లో నీటిని 8 అడుగులు ఉండేలా, జొహరాపురం దగ్గర ఉన్న కేసి కెనాల్ గేట్లను మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్ ఈ నిఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, నగర మేయర్ బి వై రామయ్య, కర్నూలు ఆర్డీవో హరి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఫిషరీస్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో నారా లోకేశ్‌తో భేటీ..!

**మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ, చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం వల్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర గత కొన్ని రోజులుగా విరమించడం జరిగింది. అందులో భాగంగానే ఆదివారం ఢిల్లీలో ఉన్న నారా లోకేశ్‌ను ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్‌ల కోఆర్డినేటర్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మరియు ఎంపి రాంమోహన్‌నాయుడు, లోకసభ సభ్యులు కనకమేడల రవీంద్ర, కదిరి మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా తదితరులు నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అలాగే యువగళం పాదయాత్ర గురించి మరియు ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల గురించి చర్చించుకోవడం జరిగింది. అలాగే వచ్చే వారం నుండి యువగళం పాదయాత్ర మళ్లీ పునఃప్రారంభించడం జరుగుతుందని కావునా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఇందుకు ప్రతిఒక్కరు కష్టపడాలన్నారు.



# అన్నదాతలకు.. వర్రీ ..!

- ఈ ఏడాది పూర్తి స్థాయిలో కరుణించని వరుణుడు ..
- వర్షాభావ పరిస్థితులతో భారీగా తగ్గిన వరి సాగు
- ఉమ్మడి జిల్లా వరి సాధారణ విస్తీర్ణం 93వేల హెక్టార్లు
- ఇందులో 50శాతం కూడా సాగుకు నోచుకోని వైనం
- ఆరుతడి పంటలు సాగు చేయాలని అధికారుల సూచన
- పలించిన వ్యవసాయ శాఖ అధికారుల వ్యూహం ..





**ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గత కొద్ది కాలంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఏడాది పూర్తి స్థాయిలో వరుణుడు కరుణించక పోవడంతో ఉమ్మడి కర్నూల్ జిల్లాలో వరి సాగు భారీగా తగ్గింది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలంటూ అధికారులు చేసిన సూచనలు పలించాయి. ఉమ్మడి కర్నూల్ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో ఆరుతడి పంటలైన కంది, జొన్న, పత్తి, ఆముదం తదితర పంటలను అన్నదాతలు పెద్ద ఎత్తున సాగు చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నిండుకోని జలాశయాలు, వెలవెల బోతున్న చెరువులు, అడుగంటిన భూగర్భ జలాలతో అన్నదాతల్లో వరిసాగు పై తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఖరీఫ్‌సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా రైతులు ఇంకా నారుమళ్లను సైతం సిద్దంచేయలేదు**

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 24, ప్రభతవార్త :** . ప్రతి సంవత్సరం ఆగష్టు ప్రారంభంలోనే ఏ తోటలో చూసినా నారుమళ్లు కనిపించేవి. అయితే ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో కనీస వర్షపాతం నమోదు కాలేదు. దీంతో నేటికీ నారుమళ్ల సాగు అరకొరగానే వుంది. ఇప్పటివరకు అరకొరగా కురిసిన వర్షాలు కేవలం ఆరుతడి పంటలను విత్తుకోవడానికి మాత్రమే పనికి వచ్చాయని రైతులు పెర్కొంటున్నారు. భారీ వర్షాలు కురువక పోవడంతో వరిసాగుకు తీవ్ర ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. జలాశయాలు, చెరువుల్లో నీరు చేరక పోవడం ఒకెత్తయితే బోరుబావుల్లో సైతం నీరు పెరగలేదు. వర్షాలు ఆశించిన మేర పడకపోవడంతో బోర్లలో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. దీంతో వ్యవసాయాధికారులు వరి సాగు చేపట్టవద్దని అన్నదాతలకు సూచిస్తూ వచ్చారు.

• వివరాలు 2లో

## చంద్రబాబును అరెస్టు చేసి..
# వైసీపీ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు..!

- మీడియాపై వైసీపీ నాయకులు దాడులు చేస్తున్నారు...
- జిల్లా ఎస్పీ, డిఎస్పీ, సిఐలపై లీగల్ చర్యలు తీసుకుంటాం
- మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ



**రాష్ట్రంలో రాజన్న రాజ్యం వస్తుందని చెప్పి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని అరోపించారు. ప్రతి జిల్లాలో వైసీపీ పాలనపై ప్రజావ్యతిరేక మొదలయిందన్నారు. ప్రతిపక్ష నాయకులపై కేసులుపెట్టి వేధిస్తున్నారని అరోపించారు. మహిళను అని కూడ చూడకుండా అర్ధరాత్రి వందల మంది పోలీసులతో వచ్చి శాంతంగా దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేశారని మీడియా వారిపై కూడ దాడులు చేశారని ఆమె అరోపించారు.**

**నంద్యాల విద్య, సెప్టెంబరు 24, ప్రభతవార్తః** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును నంద్యా ల్లోని ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద గత 14 రోజుల క్రితం అరెస్టు చేసిన విషయం విధితమే. ఎక్కడైతే చంద్రబాబును అరెస్టు చేశారో అదే ప్రాంతంలో ఆమ రణ నిరాహారదీక్షకు పూనుకున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి దీక్షను పోలీసులు భగ్నం చేసి అర్ధరాత్రి ఇంటికి తరలించిన విషయం విధితమే. ఈసందర్భంగా ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రాజన్న రాజ్యం వస్తుందని చెప్పి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని అరోపించారు. ప్రతి జిల్లాలో వైసీపీ పాలనపై ప్రజావ్యతిరేక మొదలయిందన్నారు. ప్రతిపక్ష నాయకులపై కేసులుపెట్టి వేధిస్తున్నారని అరోపించారు. మహిళను అని కూడ చూడ కుండా అర్ధరాత్రి వందల మంది పోలీసులతో వచ్చి శాంతంగా దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేశారని మీడియా వారిపై కూడ దాడులు చేశారని ఆమె అరో పించారు. నంద్యాల జిల్లా ఎస్పీ, డిఎస్పీ, సిఐలపై లీగల్ గా ముందుకు పోతామన్నారు. మాజీ ముఖ్యమంత్రి అన్న హోదా లేకుండా చంద్రబాబును జైల్లో పెట్టి మానసికంగా వేధిస్తు హింసిస్తున్నారన్నారు. ఈకేసు లో అధారం లేకుండా అరెసు చేశారన్నారు. లోకేష్ కూడ అరెస్టు చేయడానికి రంగం సిద్ధం చేశారని యువ నాయకుడు లోకేష్‌ను టచ్ చేస్తే రాష్ట్రం భగ్గుమంటుందన్నారు. అక్రమ కేసులు, అరెస్టు చేస్తు పోతే ఈరాష్ట్ర ంలో ఎమ్మెల్యేల ఇళ్ళను ముట్టడిస్తామని హెచ్చరించారు. టిడిపి నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీపీఎస్.. సర్కార్ ఓ ఎస్..!

- ప్రభుత్వం తీరుపై మండిపడుతున్న రాష్ట్ర ఉద్యోగులు..
- రిటైర్డ్ ఉద్యోగికి మరింత నష్టం..
- గ్యారెంటీ లేని (జీపీఎస్) గ్యారెంటీ పెన్షన్ స్కీం..
- బలవంతంగా రుద్దుడు అన్యాయం..
- ఓపీఎస్ సాధనకై ఆందోళన బాటకు సిద్ధమవుతున్న ఉద్యోగులు..

**కోసిగి, సెప్టెంబరు 24, ప్రభతవార్త** "రాష్ట్ర ప్రభుత్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది.. ఇన్ని నాళ్ల ఉద్యోగులకు అవసరమైన సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ కావాలని కలలు కంటున్న ఉద్యోగులకు ప్రభుత్వం నిరాశ మిగిల్చింది.. సీపీఎస్ స్థానంలో జీపీఎస్ అమలుకు కేబినెట్ సమావేశాల్లో ఆమోదించడంతో సీపీఎస్ ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది.. దీంతో ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలుబెట్టుకోలేదని ఉద్యోగులు ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు.. చేసేది లేక ఓపీఎస్ సాధనకై తిరుగుబాటు తప్పదని ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నారు.. దశల వారిగా ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు"..
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సీపీఎస్ ఉద్యోగులకు బుజ్జిగించే నేపథ్యంలో తాము గద్దె నెక్కితే సీపీఎస్‌ను రద్దు చేస్తామని, ఓపీఎస్‌ను కొనసాగిస్తామని హామి ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల గడిచిన తరువాత సీపీఎస్ స్థానంలో జీపీఎస్ అంటే గ్యారెంట్ పెన్షన్ స్కీమ్ ను ఇస్తామని కేబినెట్ సమావేశాల్లో ఆమోదించడంపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర స్థాయిలో భగ్గుమంటున్నారు.. రాష్ట్రంలో ఉన్న సుమారు ఐదు లక్షల మంది ఉద్యోగుల..

2లో

# వేకువజామున పంటను దున్నేసిన.. హైవే అధికారులు

**- తిరగబడిన రైతులు, ప్రజా సంఘాలు - నష్టపోతున్న కౌలు రైతులు**

నందికొట్కూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: నేషనల్ హైవే అథారిటీ వారి ఆదేశాల మేరకు స్తానిక రెవెన్యూ అధికారుల సహాకారంతో కాంట్రాక్టర్లు పట్టణ సమీపంలో హైవేలో పోతున్న పంట పొలాలను ఆదివారం తెల్లవారుజామున ప్రోక్‌లైన్ల ద్వారా పంటను చెడగొట్టడం చేస్తుండగా ఈ విషయం తెలిసిన వెంటనే రైతులు, ప్రజా సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని అడ్డగించారు. హైవేలో పోయే భూములకు తగిన నష్ట పరిహారం భూయ జమానులకు నేషన్ హైవే అథారిటి ఇండియా వారు పరిహారం చెల్లిలంచారు. అయితే యజమానులు ఇంకా పనులు ప్రారంభించడానికి జాప్యం అవుతుందని తమ పొలాలను కౌలుకు ఇచ్చారు. ఇదేమి తెలియని కౌలు రైతులు మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేశారు. పంటకూడ ఒక 20 రోజులలోపు చేతికి వస్తుందనగా హైవే కాంట్రాక్టర్లు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామున జేసిబిల ద్వారా వందల సంఖ్యలో పంట పొలాలను చెడగొట్టేందుకు సిద్ధం కావడంతో కౌలు రైతుల భాధలు వర్ణణాతీం. ఎకరాకు దాదాపు రూ. 25వేలు పెట్టుబడి, కౌలు రూ. 15వేలు చెల్లించి పంటలు వేయగా పంటను నాశనం చేయడం దారుణ మని అప్పులు చేసి పంటలు వేశామని, ఒక 25 రోజులు గడువు ఇస్తే మా పంట చేతికి వస్తుందని కొంత సమయం ఇవ్వాలని లేక పోతే కౌలు రైతులకు ఆత్మహత్యలే శరణ్య మని వ్యవసాయ కార్మీక సంఘం నాయకులు తెలిపారు. గతంలో పనులను అడ్డుకుంటే ఆత్మకూరు ఆర్డీఓ నష్ట పరిహారం ఇస్తామని పంటను కోసేంత వరకు పనులు నిలిపివేస్తామని హామీ ఇచ్చారని, ఎకరాకు రూ. 50వేల వరకు పెట్టుబడి పెట్టామని, అయితే కాంట్రాక్టర్ ధుర్మార్గంగా రైతుల పంటలను రెవెన్యూ అధికారుల సహాకారంతో చెడగొట్టడం దారుణమని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, స్తానిక ఎమ్మెల్యే స్పందించి రైతులు పంటను కోసేంత వరకు కొంత గడువు ఇచ్చేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మీక సంఘం నాయకులు బెస్తరాజు, పి. పక్కీర్‌సాహెబ్, పి. వేంకటేశ్వర్లు, సిఐటియు నాయకుడు గోపాలక్రిష్ణ, మద్దిలేటి, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వానికి..
# రోజులు దగ్గర పడ్డాయి

**- ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**



**హొళగుంద, సెప్టెంబరు 24, ప్రభాతవార్త** వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం హొళగుంద లోని స్థానిక తేరుబజార్ నందు టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి వాలంటరీ వ్యవస్థకు ధీటుగా కుటుంబ సారథుల వ్యవస్థ ద్వారా టిడిపి పార్టీ చేయబోయే సంక్షేమ పథకాలు ప్రతిఒక్క ఇంటికి తెలపాలనే ఉద్దేశ్యంతో ప్రతి 30ఇళ్లకు లేదా 100ఓటర్లకు ఒక కుటుంబ సారథిని నియమించాలని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం రాబోయే రోజుల్లో తెదేపా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడమేనన్నారు. అలాగే ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేసి అందరిని కలుపుకుపోవాలని ఆమె నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, విష్ణువర్థన్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి, రైస్‌మిల్ మురళీ, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, ఎమ్మార్పీఎస్ పక్కీరప్ప, యువ నాయకులు మోయిన్, మంజునాథ్, హను మంతు, ఐటిడిపి నాగేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లి, గజ్జహళ్లి నబీరసూల్, వందవాగిలి శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టి పొలిటికల్..
# యాక్షన్ కమిటిసభ్యులుగా బిసి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



రాష్ట్రంలో జాతీయ తెలుగు దేశం పార్టి అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ కేసుల అరెస్టు కాబడి రిమాండులో ఉంటున్న తరుణంలో రాబోవు భవిషత్తును దృష్టిలో ఉంచుకుని పొలిటికల్ యాక్షన్ కమిటిని ఏర్పాటు చేస్తు అందులో బిసి జనార్దనరెడ్డికి స్థానము కల్పించారు. పూర్తి వివరాలోకి వెల్లితే ఈ నెల 11వ తేది జాతీయ తెలుగు దేశం పార్టి అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయుడను సిఐడి పోలీసులు స్కీల్ కేసులు నంద్యాల అరెస్టు చేశారు ఈ కేసులో అయనను విజయవాడ ఎసిబి కోర్టులో హాజరు పరచగా అక్కడ జర్జి 14 రోజులు రిమాండుకు అదేశించింది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగ తెలుగు దేశం శ్రేనులు అందోళనలు రాస్తారోకాలు, దర్నాలు నిరాహార దీక్షలు అమరఫ దీక్షలు చేస్తునే ఉన్నారు. అలాగే ఈ కేసులో బాబు ఎలాంటి..

2లో

# వందే భారత్‌కు.. స్వాగతం..!



**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో 9 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభించగా అందులో కర్నూలుకు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్) కు కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య, బిజెపి పార్టీ నాయకులు తదితరులు. పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశంలో ఢిల్లీ నుండి వర్చువల్ విధానం ద్వారా 9 రైళ్ళను ప్రారంభించడం జరిగిందని అందులో రెండు రైళ్లు మన ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వంత్ పూర్) కర్నూలు మీదుగా వెళ్లడం వల్ల చాలా సంతోషమని వ్యక్తము చేశారు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మన కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి వల్ల ఈరోజు మన రాష్ట్రం గుండా రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ప్రారంభమైనయని, అదేవిధంగా సికింద్రాబాద్ నుండి కర్నూలు మీదుగా వైజాగ్ వెళ్లేలా ఒక వందే భారత్ ఎక్స్ ప్రెస్ నడిచేలా ఎంపీ కృషి చేయాలన్నారు. కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ కర్నూలుకు ఈ రైలు రావడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఈ రైలు ఉద్యోగస్తులకు చాలా అనుకూలంగా ఉంటుంది అని అన్నారు. దూపాడు- నంద్యాల మరియు మంత్రాలయం- శ్రీశైలం లకు కూడా కొత్తగా రైలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆ విధంగా రైల్వే అధికారులు రిపోర్టులు పంపాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి (స్పొక్స్ పర్సన్) డాక్టర్ వినుషా రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల ఈరోజు మన కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ ఎంతో ఆధునికరించబడిందని వారి కృషి వల్లనే మన రాష్ట్రం గుండా రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ప్రారంభమైనందుకు నరేంద్ర మోడీ గారికి కర్నూల్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. కర్నూలు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు నగర ప్రముఖులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పచ్చ జెండా ఊపి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ నగరపాలక కార్పొరేటర్లు, రైల్వే స్టేషన్ మేనేజర్, రైల్వే శాఖ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, వివిధ పాఠశాల విద్యార్థులు , ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో.. వైసిపి పని అయిపోయింది..!



**మంత్రాలయం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పని అయిపోయిందని త్వరలోనే ప్రజలు ప్రభుత్వానికి చరమగీతం పాడతారని మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం లో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అధ్యక్ష్యతన కురువల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలకు కూడా అర్థమయ్యిందన్నారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ ఈ నాలు గున్నర సం.ల కాలంలో ప్రజలకు ఏమిచేశారో చెప్పలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, అడివప్పగౌడ్, చెన్నబసప్ప, వెంకటపతిరాజు, చావడి వెంకటేష్, అశోక్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, విజయరామిరెడ్డి, వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో భగ్గుమన్న.. ఫ్యాక్షన్..!

- మొదలైన ఎన్నికల వేడి
- టిడిపి నాయకులు ఒకరిపై వైసిపి నాయకులు దాడి
- ఇరువురికి గాయాలు



**ఆదోని రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త** మండల పరిధిలోని అలసందగుత్తి గ్రామంలో వైసిపి. టిడిపి వర్గాల మధ్య ఫ్యాక్షన్ గొడవలు భగ్గుమన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. టిడిపి నాయకులపై వైసిపి నాయకులు దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘర్షణలో టిడిపి కార్యకర్తలు 9మంది పురుషులకు, ఒక మహిళకు గాయాలు కాగా వైసిపి నాయకులకు నలుగురికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇరువర్గాల వారు ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. పోలీసులు ఇరువురి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



# జీపీఎస్.. సర్కార్ ఓ ఎస్..!

(తరువాయి) జీవితాలలో చీకట్లను నింపేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని వారు ఆరోపిస్తున్నారు.. వీరందరు ముక్త కంఠంతో సీపీఎస్ అమలును వ్యతిరేకిస్తున్నారు.. సీపీఎస్ కన్నా జీపీఎస్ మరింత నష్టదాయకంగా ఉందని, జీపీఎస్‌లో పదవి విరమణలో భద్రత లేదని ఉద్యోగులు అభిప్రాయ పడుతున్నారు.. జీపీఎస్ విధానంలో అనేక విషయాల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదంటున్నారు.. తమ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా సీపీఎస్ సంఘాలతో చర్చించకుండా, జీపీఎస్‌ను తమపై బలవంతంగా రుద్దుతున్నారని జిల్లాలో ఉదో ్యగులు(ఫ్యాప్టో) అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు..

మన ప్రభుత్వం వచ్చాక (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) సీపీఎస్‌ను రద్దు చేస్తాం అంటూ ఎన్నికల ముందు ఘనంగా హామి ఇచ్చిన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆ మాటపై నిలబడ్డారు.. అయితే అక్కడే ఉద్యోగులకు ట్విస్ట్ ఇచ్చారు.. సీపీఎస్ రద్దు చేస్తున్నారు.. కానీ దాని స్థానంలో ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) మాత్రం తీసుకు రావడం లేదు.. ఇక్కడ కొత్తగా జీపీఎస్(గ్యారెంటీ పెన్షన్ స్కీమ్) తెరపైకి తెచ్చారు.. దీని వల్ల తమకు ఏ మాత్రం ఉపయోగం లేదని ఉద్యోగులు చెబుతుండగా వారి మాటలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.. జీపీఎస్ వల్ల లాభాలు న్నాయని ప్రభుత్వం అంటోంది.. పైగా అది ఓపీఎస్ కంటే మెరుగైనదని చెప్పే ప్రయత్నం చేస్తోంది.. ఒకవేళ అది నిజంగా మెరుగైన పాలసీ అయినా కూడా తమకు వద్దని ఉద్యోగులు తేల్చుతున్నారు.. తమకు పాత పెన్షన్ విధానమే కావాలంటు పట్టు పడుతున్నారు.. దీనికి కేంద్రం ఒప్పుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చూపుతోంది.. అయితే ఇతర రాష్ట్రాల్లో ఇది ఎలా అమలవుతోందనేది ఉద్యోగుల వాదన.. కేవలం ఐదు సంవత్సరాల పాటు సేవ చేసే ఎంఎల్‌ఎలు, ఎంపీలకు పెన్షన్ ఇస్తూ జీవితాంతం అనగా సుమారు 35 సంవత్సరాల పాటు ప్రభుత ్వ సేవలను ప్రజలకు అందిస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వక పోవడం ఎంత వరకు సమంజసం అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.. జీపీఎస్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగి తన చివరి బేసిక్ పే లో 50 శాతం పెన్షన్ గ్యారెంటీ ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది.. ఉద్యోగుల ప్రాన్ ఖాతాల్లో జమ అయిన మొత్తం నుంచి 60 శాతం వెనక్కి తీసుకునేందుకు వీలు లేదని చెబుతున్నారు.. ఆ మొత్తం నుంచి ఎంత సొమ్ము తీసుకుంటే పెన్షన్ అంత తగ్గిపోతుందంటున్నారు.. అంటే పెన్షన్ ఎంత వస్తుందనేది గ్యారెంటీ లేదని చెబుతున్నారు.. ప్రస్తుతమున్న సీపీఎస్‌లో కూడా 60 శాతం తీసుకునే వెసులుబాటు ఉండగా జీపీఎస్‌లో ఉందో లేదో కూడా ఇప్పటికీ ఉద్యోగులకు తెలియని పరిస్థితి ఉందంటున్నారు.. ఉద్యోగి ప్రాన్ ఖాతాలో డబ్బు అంతా తీసుకుని ఆ సొమ్ముతోనే పెన్షన్ ఇస్తామంటే.. మా సొమ్ము మొత్తం తీసుకుని మాకు పెన్షన్ ఇచ్చేదేమిటి.. దీని కన్నా సీపీఎస్ బెటర్ అని ఉద్యోగులు అంటున్నారు.. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లులో ఏమైనా కొత్త అంశాలు ఉన్నాయా.. అనే అనుమానాలు ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్నాయి.. ఓపీఎస్ ఉద్యోగులకు వలే ప్రతి ఆరు నెలలకోసారి డీఆర్ ఇచ్చే అంశంపైనా ఇప్పటి వరకు ఉద్యోగులకు స్పష్టంగా చెప్పలేదు.. పీఆర్‌సీ ఉండదు.. ఈహెచ్‌ఎస్ పైనా కూడా స్పష్టత లేదు.. ఇది ఏ రకంగా ఓపీఎస్ కన్నా గ్యారెంటీ స్కీమో చెప్పాలంటూ సీపీఎస్ ఉద్యోగులు మండిపడుతు న్నారు.. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు పాత పెన్షన్ పథకం(ఓపీఎస్) అమలు చేయాలని రాష్ట్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.. సీపీఎస్ కన్నా జీపీఎస్ ఘోరమైందని, ఓపీఎస్‌కు తప్ప దేనికి తాము అంగీకరించే పరిస్థితి లేదని స్పష్టం చేస్తున్నారు.. కేబినెట్ ప్రకటన వెలువడిన వెంటనే పలుచోట్ల సీపీఎస్ ఉద్యోగులు నిరసనలు ప్రదర్శించారు.. దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఐక్య పోరాటాలు చేసేందుకు సిద్దమవుతున్నాయి.. ఏయే శాఖల ఉద్యోగులు వారి వారి సంఘాలను మిళితం చేసుకుని ఏకతాటిపై ఓపీఎస్ సాధనకు రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్దమవుతున్నాయి.. రాష్ట్రంలో ఉండే సుమారు ఐదు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులందరూ ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్న జీపీఎస్ బిల్లును రాష్ట్ర ప్రజలు ఉద్యోగుల ప్రతినిధులుగా ఎంఎల్ఎలు, ఎంఎల్‌సీలు అసెంబ్లీ సమావేశాల్లో వ్యతిరేకించాలని కోరుతున్నారు.. ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లోను జీపీఎస్‌ను అంగీకరించేది లేదని, ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని హెచ్చరిస్తున్నారు.. ఇప్పటికే పలు కారణాలతో ఉద్యోగులు ప్రభుత్వంపై రగిలిపోతున్నారు.. పీఆర్‌సీ విషయంలో ఉద్యోగులు ఎవ్వరు కూడా సంతోషంగా లేరు.. ఉపాధ్యాయులకు బోధనేతర విధులను పెంచడం ద్వారా వారిలో కూడా అసంతృప్తి మొదలైంది.. టైంకు జీతాలు పడని కొన్ని ప్రభుత్వ శాఖలు ఉన్నాయి.. ఇటీవలే విద్యుత్ ఉద్యోగులకు కూడా జీతాల కోసం ఆందోళన మొదలు పెట్టారు.. కాగా కాంట్రాక్టు ఉద్యోగులకు మాత్రమే జగన్ ప్రభుత్వంలో మేలు జరిగిందని అంటున్నారు.. అయితే రానున్న ఎన్నికల్లో సచివాలయ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఎన్నికల్లో ఏ మేరకు లబ్ది చేకూరుస్తారనేది ప్రశ్న.. సచివాలయ ఉద్యోగులు సైతం జీపీఎస్‌పై వ్యతిరేకత తోనే ఉన్నారు.. ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సీపీఎస్ విషయంలో తీవ్ర నిరాశతో ఉన్నారు.. సీపీఎస్ రద్దు అనేది తాము కొత్తగా అడగడం లేదని, ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీయే అని, ఆ హామీ వల్లే అప్పట్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించామంటున్నారు..ఏది ఏమైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మాత్రం సర్వత్ర వ్యతిరేకత ఎదురవుతోంది..

**జీపీఎస్ అమలు దారుణం: రంగన్న, ఫ్యాప్టో కో-చైర్మన్, కర్నూలు.**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం(సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ పథకం(ఓపీఎస్) తీసుకొస్తామని ప్రతి పక్ష నేతగా ప్రతి సభలోను వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి చెప్పుకుంటూ వచ్చారు.. నాలుగున్నరేళ్ల పట్టించుకోకుండా ఇప్పుడు కొత్తగా గ్యారెంటీ పెన్షన్ పథకం(జీపీఎస్) పేరుతో ఉద్యోగుల పదవీవిరమణ తరువాత ప్రయోజనాలు కల్పిస్తామంటూ మోసానికి తెర తీసారని ఫ్యాప్టో జిల్లా కో-చైర్మన్ రంగన్న విమర్శించారు..ప్రతిపక్ష నేత హోదాలో ఓపీఎస్ హామీతో ఉద్యోగులకు దగ్గరయి అధికారంలోకి రాగానే సీఎం హోదాలో జగన్ మాట మార్చారు.. ఓపీఎస్ మోయలేని భారమంటూ కొత్త పల్లవి అందుకున్నారు.. ప్రతి పక్షనేత హోదాలో ప్రభుత్వంపై భారం పడుతుందని ఎన్నికల సమయంలో జగన్‌కు తెలియదా అని ప్రశ్నించారు.. జీపీఎస్ అమలు మాత్రం దారుణమన్నారు..

## అన్నదాతలకు.. వర్రీ ..!

(తరువాయి) వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అన్నదాతలు ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని, వరి సాగు చేయరాదని సూచిస్తున్నారు. దీంతో రైతులు వరిసాగు చేయడానికి వెనుకాడుతున్నారు. ఉమ్మడి కర్నూల్ జిల్లాలో వరిసాగు సాధారణ విస్తీర్ణం 93వేల హెక్టార్లు కాగా, ఇందులో పావలావంతుకు కూడా సాగు మించలేదని అన్నదాతలు పేర్కొంటున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, కాలువలు, చెరువుల్లో నీరు అందుబాటులో లేకపోవడంతో వరి సాగు బాగా తగ్గినట్లు వ్యవసాయ శాఖ అధికారులే పేర్కొంటున్నారు. సాధారణంగా రైతులు జూన్, జులై నెలల్లో వరిసాగు కోసం నారు పోస్తారు. అనంతరం ఆగష్టు మాసంలో రైతులు వరినాటు వేస్తారు. అయితే ఈ సంవత్సరం నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అన్నదాతలు నారు మళ్లు కూడా చాలా తక్కువగా ఏర్పాటు చేసుకున్నారు. నారుమళ్లు సాగుచేసిన వర్షాలు రాకపోతే వృధా అవుతుందని, భారీ వర్షాలు కురిస్తేనే వరినాట్లు వేసే అవకాశం వుంటుందన్న కారణఘంగా రైతులు ఎదురు చూడటంతోనే సమయం ముగిసిపోయింది. దీంతో వరి అత్యధికంగా సాగుచేసే కాలువలు, బోరు బావుల కింద ఈఏడాది వరి సాగు కనుచూపు మేరలో కానరావడంలేదు. ఏదిఏమైనా ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఈ ఏడాది వరి సాగు భారీగా తగ్గడం చర్చనీయాంశంగా మారింది.

### తెలుగు దేశం పార్టి పొలిటికల్..
## యాక్షన్ కమిటిసభ్యులుగా బిసి

(తరువాయి) తప్పు చేయలేదని సుప్రి ంకోర్టు న్యాయవాది సిదార్థ లూద్రా వాదిస్తున్నారు. అయిన సరే ప్రభుత్వం కస్టడికి ఇవ్వాలని కోరగా జడ్జి రెండు రోజులు కస్టడికి అదేశించింది.ఇది అదివారము సాయంత్రములో ముగుస్తున్న తరుణంలో రాజమంత్రి జైలుల్నోఏ ఉంటుచంద్రబాబు తెలుగు దేశం పార్టి ఎన్నటికి నీరుగారి పోదంటు ఉన్నటుఏండి రాజకీయ పొలికల యాక్షన్ కమిటిని ఏరా ్పటు చేశారు ఇందులో బనగానపల్లె మాజీ యంయల్ఏ బిసి జనార్దనరెడ్డికి స్థానము కల్పించారు కమిటి సభ్యులుగా యనుముల రామకృష్ణుడు, కింజారపు అచ్చెనాయుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, యంఏ షరీఫ్, పయావుల కేశవ్, నందమూరి బాలకృష్ణ, నిమ్మలనాయనాయుడు,నక్కాఅనందబాబు, కాలువశ్రీనివాసులు, కొల్లురవీంద్ర, బిపి జనార్దనరెడ్డి, వంగలపూడి అనిత, బీదరవిచంద్రయాదవ్, నారాలోకేష్‌తో కూడిన 14మందిని పొలికల్ యాక్షన్ కమిటి సభ్యులుగా నియమించారు. మొత్త ్ం మీద రాష్ట్ర పొలికల్ యాక్షన్‌లో బిసికి స్థానము కలుగడముతో కర్నూలు, నంద్యాల జిల్లా తెలుగు తమ్ముళ్ల అనందము వ్యక్తం చేస్తున్నారు.

## 62 సంవత్సరాల వృద్ధురాలిపై అత్యాచారము

కోవెలకుంట్ల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త

పట్టణ శివారుల్లో 62 సంవత్సరాల వృద్దురాలు గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారము చేశారని యస్ఐ మౌలానా చెప్పారు. అమె తెలిపిన వివరాల మేరకు సంజామల గ్రామానినిక చెందిన జహిదున్నీసా అనే మతి స్థితిమితములేని వృద్దురాలు కోవెలకుంట్ల బస్టాండు పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండగా శనివారము అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అమెను బైకుపై ఎకి ్కంచుకుని గు ంజలపాడు రస్తా వైపు తీసుకుని వెళ్లి అక్కడ అత్యాచారము చేసి అనంతరము వారే తీసుకుని వచ్చి పెట్రోలు బంకు వద్ద వదలి వెళ్లగా అక్కడున్న గమస్తాలు పోలీసులకు సమాచారము ఇవ్వడముతో అమెకు వైద్యపరీక్షలు చేయించి మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించినట్లు యస్ఐ చెప్పారు.

## టిడిపి రిలేనిరహారదీక్షలకు జోష్ నింపుతున్న యువనాయకుడు

**: పఠాన్ వలిఖాన్ ఆద్వర్యంలో 50మందితో దీక్ష**

**: మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తా**



ఆత్మకూరు సెప్టెంబర్24,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను ఖండిస్తూ కొనసాగిస్తున్న రిలే నిరహారదీక్షలకు యువకులకు పార్టీ క్యాడర్ జోష్ నింపేందుకు 1వ వార్డు టిడిపి ఇంచార్జీ పఠాన్ వలిఖాన్ తనదైన శైలిలో రాజకీయాలలో ముందుకు వెళ్తూన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా టిడిపి ఆద్వర్యంలో చేపట్టిన నిరహార దీక్షలకు 50మంది యువకులతో దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా పఠాన్ వలిఖాన్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో పార్టీ కోసం పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులు ఏమి చేయలేవని అన్నారు. ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడే అదినేతను అక్రమంగా అరెస్టు చేసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ది చెప్పే రోజులు దగ్గరలో పడ్డాయన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా శ్రేయోస్సు కోసం ఎప్పటికప్పుడు పాటుపడుతున్న మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని మళ్లీ ఎంఎల్ఏగా గెలుపించుకునేందుకు యువకులందరు సైనికుల్లా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**-14 సభ్యుల నియామకం**

**నంద్యాల విద్య, సెప్టెంబరు 24, ప్రభాతవార్తః** రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కాబడిన నేపథ ్యంలో కార్యకర్తల్లో, నాయకుల్లో ఎలాంటి భయాందోళనలు చెందకుండా అయోమయంకు తావు ఇవ్వకుండా ఉండేందుకు రాష్ట్రంలో టిడిపి పొలికల్ యాక్షన్ కమిటీ నియామకం చేస్తు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు ఉత్తర్వులు జారీచేశారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీని నియమించారు. ఇందులో 14 మంది సభ్యులతో కమిటీ నియామం చేపట్టారు. వీరిలో యనమల రామకృష్ణుడు, కింజరపు అచ్చం నాయుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంఎస్ షరీఫ్, పయ్యావుల కేశవ్, నందమూరి బాలకృష్ణ, నిమ ్మల రామనాయుడు, నక్కా ఆనందబాబు, కాల్వ శ్రీనివాసులు, కొల్లు రవీంద్ర, బిసి జనార్ధన్‌రెడ్డి, వంగలపూడి అనిత, బీద రవిచంద్రయాదవ్, నారా లోకేష్‌లు ఉన్నారు. వీరు కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపేందుకు సభలు, సమావేశాలు నిర్వహించాలని అదేశించారు.

## సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆదోనిలీగల్, సెప్టెంబర్24, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) కార్యాలయం వద్ద సత్యశోధక్ సమాజ్ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అణగారిన కులాలకు విద్యను అందించడమే సత్యశోధక్ సమాజ్ లక్ష్యమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రమేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అణగారిన కులాలకు పూర్తిస్థాయిలో విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కుల నిర్మూలన లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 1930 సంవత్సరంలో మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సామూహిక ఉద్యమంతో జేదే వంటి సమాజ్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారన్నారు. దీంతో సత్య సమాజ్ కార్యకలాపాలు ఆగిపోయాయన్నారు. ఈ సత్యశోధక్ సమాజ్ ఆశయాల కోసం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉద్యమం చేపడతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఏఐకేఎంఎస్ రాజు, ఏఎఫ్ నాగేంద్రప్ప, పీడీఎస్‌యూ నాయకులు అఖండ, నరేష్‌లు పాల్గొన్నారు.

## గ్రందాలయాలు విజ్ఞానమునకు మూల స్థంబాలు



**కోవెలకుంట్ల,సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** గ్రందాలయాలు విజ్ఞానమునకు దనాగారము లాంటివని రిటైండ్ తెలుగు పండితుడు చెన్నకేశవశాస్త్రి అన్నారు. అదివారము గిద్దలూరు గ్రామములో ఉన్న గ్రందాలయా లనికి 2300విలువగల అద్యాత్మిక కథలు, సామిత్య,నవలలుజికే, ప్రముఖ వ్యక్తులజీవిత చరిత్ర ) గల పుస్తకాలను అదికారి బాలతిమ్మారెడ్డికి అందించారు. ఈ పుస్తకానలు గిద్దలూరు బిడిసి నిర్వహాకులు టి.మద్దిలేటి అద్వర్యంలో అందించారు. ఈసందర్భముగా రిటైండ్ పండితుడు చెన్న కేశవ శాస్త్రి మాట్లాడుతూ గ్రందాలయాలు విజ్ఞానమును సంపాదించుకోవడానికి మూల స్థంబాలుగా పని చేస్తాయని చెప్పారు. ఈకార్యక్రమంలో సందీప్, జివిజయకుమారు, ఓబయ్య, బి.వెంకటేశ్వర్లు,పూల. పుల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.,

## కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు



**కౌతాళం, సెప్టెంబర్24, ప్రభాతవార్త ;** మండలంలోని లింగాలదిన్నె గ్రామంలో టీడీపీ నాయకురాలు మీనాక్షమ్మ అకాల మరణం చెందడం బాధాకరమని టీడీపీ రాష్ట రైతుసంఘం ప్రధాన కారయదర్శి అడివప్పగౌడ్ తలెఎఇపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ మాట్లాడుతూ మీనాక్షమ్మ అంత్యక్రియలకు టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. మండలంలోని ఏ గ్రామ ప్రజలకైనా కష్టం వచ్చినా, నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం మీనాక్షమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉలిగయ్య, అడివప్పగౌడ్, పదలకుంట, సర్పంచ్ రంగస్వామి, గోవిందప్ప, నాగరాజు, లక్కీ గోవిందు, కాత్రికి చంద్ర, బంగారయ్య, రామన్నగౌడ్, చంద్రప్ప, ధ్యావన్నగౌడ్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవ వైపు అతని ఆలోచన..!

**- అనాథలకు అండగా విద్య వైద్యంకు ప్రోత్సాహం : షబ్బీర్ అహమ్మద్**

**- ఐఏఎస్ చదవాలని ఉన్నా పేద విద్యార్థులకు సహకారం అందించేందుకు ముందుకు**



**చాగలమర్రి,సెప్టెంబర్24,ప్రభాతవార్త:**

ప్రతి మనిషి పుట్టిన తరువాత సాటి మనిషికి,సమాజానికి ఏదో చేయాలన్న సంకల్పం,సహాయ ప్రోత్సాహం సమాజన సేవ కోసం అతని ఆలోచన మళ్లినప్పుడే ప్రతి మానవ జీవితానికి సార్థకత లభిస్తుంది.నిత్యం సమాజ సేవ కోసం ఏదో ఒక రూపంలో ప్రోత్సాహన్ని అందించి ఇటు సమాజానికి,అటు తాను ఎంచుకున్న మార్గానికి దరి చేరాలన్న ఆలోచనలతోనే చక్రంబీడీ ప్రొఫ్రైటర్,ప్రముఖ వ్యాపారవేత్త,రియల్ ఎస్టేట్ ముల్లా షబ్బీర్ అహమ్మద్ లక్ష్యంగా ఎంచుకు న్నారు. చాగలమర్రి గ్రామానికి చెందిన ముల్లా షబ్బీర్ అహమ్మద్ తల్లిదండ్రులు అఫీజాబీ, ఖాజామొహిద్దీన్ బీఏ అన్సర్ చదువు చదివి ఖాదీ బోర్డులో ఉన్నత ఉద్యోగం ఆనాటి కాలంలోనే పొందగలిగారు.ఈయన బీఏ అన్సర్ మద్రాస్ నగరంలో చదవడం విశేషం.తన సంతానంలో ఒకరైన ముల్లా షబ్బీర్ మెట్రిక్ వరకు చదివి స్వతహాగా వ్యాపారం చేయాలన్నా లక్ష్యంతో చాగలమర్రిలో చ క్రంబీడీ ఫ్యాక్టరీని స్థాపించారు. ఫ్యాక్టరీని ఏర్పాటుచేసుకుని అందులో తయారైన చక్రంబీడీలను గ్రామాలకు,పట్టణాలకు సరఫరా చేస్తూ చిన్న చిన్నగా అంచెలంచెలుగా ఎదుగుతూ బీడీ వ్యాపారం నుండి కట్టడాల వైపు దృష్టిసారించి గృహాలు,స్కూళ్లు పలు వాటిని కట్టిస్తూ రియల్ ఎస్టేట్ వైపు అతని చూపు మళ్లించారు.రియల్ ఎస్టేట్ విభాగంలో భూములను కొనుగోలుచేసి వెంచర్లుగా ఏర్పాటుచేసుకుని ఇంటిస్థలాలు క్రయవిక్రయాలు చేస్తూ తనకు వచ్చిన లాభంలో 25శాతం సమాజసేవ కోసం ఖర్చు చేయడం జరిగింది.సమాజసేవలో విద్య,వైద్యం, క్రీడలు, జాతీయ,అంతర్జాతీయస్థాయిలో వెళ్లే క్రీడాకారులకు వారికి ప్రోత్సాహం అందిస్తూ వారికయ్యే ఖర్చులను భరిస్తూ చాగలమర్రికి చెందిన క్రీడాకారుడికి ఇతర దేశాలల్లో ఆడేందుకు ప్రోత్సాహన్ని అందించి అతడు విజయం సాధించడానికి కారణమవ్వడం చాగలమర్రికే గర్వకారణం.ఆ క్రీడాకారుని ఒక స్థాయిలో నిలిపిన వ్యక్తి షబ్బీర్ అహమ్మద్ అని చెప్పవచ్చు.అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు గురైై ఆసుపత్రిలో చూపించుకోలేని స్థోమతలేని ఎంతో మంది పేదలకు చేయూతనిచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఉండటానికి నివాసంలేని కటిక పేదలకు కూడా గృహనిర్మాణాల్లో భాగమైన శ్లాబులను వేయించారు.ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని కాలిపోతే అతని రేకుల షెడ్ నిర్మాణానికి అయ్యే ఖర్చు అతనే భరించడం జరిగింది.క్రిస్మస్,రంజాన్ పండుగలకు పేదలకు సహాయం అందిస్తూ, వినాయకచవితి పండుగకు కొందరికి విగ్రహాలను కొనుగోలు చేసి ఇవ్వడంతోపాటు పేదలకు వస్త్రదానం,వివాహాలకు మంగళసూత్రం లాంటివి ఎందరికో సహాయం చేసి దానగుణం చాటుకున్న వ్యక్తిగా నిలిచారు.విద్యలో ప్రావీణ్యం ఉండి ఉన్నత చదువులో చదవలేని వారికి ప్రోత్సాహన్ని అందించేందుకు సిద్దంగా ఉన్నారు.

**ఐఏఎస్ చదవాలన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తా : షబ్బీర్**

చాగలమర్రి మండలంలోని ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో ఉన్న పేద విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభ ఉండి చదువుకోలేక ఉన్నట్లయితే వారికి చదువు కునేందుకు తన వంతు సహాయ సహకా రాలు అందిస్తానని చక్రంబీడీ ప్రొఫైటర్ ముల్లా షబ్బీర్ అహమ్మద్ తెలిపారు.పేద విద్యార్థులు ప్రతిభ ఐఏఎస్ చదవాలనే కోరిక ఉన్నవారు ఆర్థిక స్థోమత లేక ఇంటి వద్ద సతమతమవుతున్నవారికి ప్రోత్సాహన్ని ఇచ్చి ఐఎఎస్ చదివేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రులల్లో చూపిం చుకోలేక సతమతమవుతున్న వారికి కూడా చేయూత నందిస్తానన్నారు. దేవుని ఆశీర్వాదం ఉన్నంత వరకు సమాజసేవ కోసం తనశక్తి వంచన లేకుండా తన వంతు సహాయస హకారాలు అందిస్తానని తెలిపారు.



## బాల గణేష్ భక్తబృందం అధ్వర్యంలో అన్నదానం



**కల్లూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్తః** కల్లూరు అర్బన్ 35వ వార్డు ఫరూక్ నగర్ ప్రాంతంలో ఆదివారం బాల గణేష్ భక్త బృందం అధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని విగ్రహం వద్ద అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విగ్రహ దాత పందిపాడు శివశంకర్‌రెడ్డి, జయసాయి బిల్డర్స్ అధినేత సాపూరి వీరయ్య, 35వ వార్డు కార్పొరేటర్ సాపూరి మాధురి, 32వ వార్డు కార్పొరేటర్ సానా శ్రీనివాసులు, మిడుతూరు శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 19 సంవత ్సరాల నుండి ఏకతాటిగా వినాయకుని నవరాత్రులు, రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. నేడు రక్తదాన కార్యక్రమంలో దాదాపు 55 మంది దాక రక్తదానం ఇవ్వడం జరిగిందన్నారు. వంటమాస్టర్ వెంకటేశ్వర్లు, మోహన్, చెన్నకేశవులు, నాగార్జునగౌడ్, శ్రీనివాసులు మాట్లాడుతూ అక్షయ బ్లడ్‌బ్యాంకు సహకారంతో నూతన కమిటీ యూత్ వంశీ, వీరేష్, దినేష్, అనిల్, తులసి, కిరణ్, బాలగణేష్ కమిటీ సభ్యులు చెన్నకేశవులు, కన్వీనర్ విజయ్, నర్సింగ్, నాగార్జున, మురళీ, శ్రీను, వంశీలు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో బాలగణేష్ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు నంద్యాల్లో ఐసిఐసిఐ బ్యాంకు ఉద్యోగాలకు ఇంటర్వూలు



**నంద్యాల విద్య, సెప్టెంబరు 24, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్టేట్‌బా ్యంకు కాలనీలో ఉన్న రామకృష్ణ పిజి కళాశాలలో ఐసిఐసి బ్యాంకులో ఉద్యోగాల కొలువుల కోసం ఇంటర్వూలు నిర్వహిస్తున్నట్లు కళాశాలల చైర్మన్ డా.గడ్డం రామకృష్ణారెడ్డి తెలిపారు. నేడు ఖాళీగా ఉన్న ఐసిఐసిఐ బ్యాంకులో డిగ్రీ పాస్‌అయిన విద్యార్థులకు బ్యాంకులో రిలేషన్స్ మేనేజర్ పోస్టుల కొరకు ఇంటర్వూలు నిర్వహిస్తున్నారు. బిఏ, బికాం, బిఎస్సీ పాస్ అయి 25 సంవత ్సరాల లోపు విద్యార్థులు ఈ ఇంటర్వూలకు హాజరుకావచ్చన్నారు. ఇంటర్వూలకు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిరాక్స్ కాపీలు, రెజ్యూమ్‌తో పాటు రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలతో ఇంటర్వూలకు హాజరుకావాలన్నారు. సెలెక్టు అయిన విద్యారు ్థలకు సంవత ్సరానికి రూ.2.60 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకెజీ ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర ్మన్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## పాత పెన్షన్ సాధన కోసం ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

**- జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మాధవస్వామి**



**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 24, ప్రభాతవార్తః** ఫ్యాప్టో రాష్ట్రశాఖ పిలుపు మేరకు 25వ తేది సోమవారం ఛలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కార్యక్రమాన్ని ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నంద్యాల జిల్లా చైర్మన్ మాధవస్వామి, ఫ్యాప్టో నాయకులు ఎస్ చంద్రశేఖర్, నగిరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులను, ఉద్యోగులను కోరారు. ఆదివారం ఎస్టీయు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 4 లక్షల మంది ఉద్యోగులకు సంబంధించిన ప్రస్తుత ముఖ ్యమంత్రి, ఆ నాటి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయా త్రలో గల్లి గల్లిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని మేం అధికారంలోకి వచ్చిన తరువాత వారంలోపు అమలు చేస్తామని చెప్పి కమిటీలతో కాలయాపన చేసి చివరకు సిపిఎస్ స్థానంలో అత్యంత ప్రమాదకరమైన జీపిఎస్ అమలుచేస్తామని అందుకు అనుగుణంగా మంత్రి మండలిలో జీపిఎస్ బిల్లుకు ఆమోదం తెలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సిపిఎస్, జీపిఎస్‌ను తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రా ష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఫ్యాప్టో సంఘాలు యుటిఎఫ్, జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, రామ్మోహన్, రామకృష్ణుడు, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి మౌలాలి, నాగేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్257 జిల్లా అధ్యక్షులు ఎం రామచంద్రారెడ్డి,సుబ్బారెడ్డి, ఏపిటిఎఫ్1938 నగరి వెంకటేశ్వర్లు, ఎం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బనగానపల్లె మండల అధ్యక్షులుగా నియామకం



**బనగానపల్లె,సెప్టెంబర్24,ప్రభాతవార్త:** బనగానపల్లె మండల బీజేపీ అధ్యక్షులుగా సిద్దమోని యాదగిరిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నియమించారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.అలాగే నా మీద నమ్మకంతో నా సేవలను గుర్తించి మండల అధ్య క్షులుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివకృష్ణ యాదవ్,శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బెస్త సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్24,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అ క్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే ్య బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం టీడీపీ బెస్త సంఘం(మత్స్యకారులు) ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు.ఈ మేరకు దీక్షలో పాల్గొన్న బెస్త సంఘం వారికి టీడీపీ నాయకులు పూలమాలలువేసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బెస్త సంఘం నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఎలాంటి ముందస్తు నోటీసులు అందజేయకుండా,ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేకపోయినప్పటికి అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు.వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం దీక్షలో పాల్గొన్న వారికి మాజీ ఎమ్మెల్యే ్య బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రా ష్ట్ర థాయ్‌బాక్సి ంగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డితోపాటు టీడీపీ నాయకులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,యనకండ్ల ఖాదర్,పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, నరసింహారెడ్డి, గుండం విజయనాగేశ్వరరెడ్డి తదితరులు నిమ్మరసం ఇచ్చి వారి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జక్కు సురేష్,కిట్టన్న,రామాంజనేయులు తదితర బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బనగానపల్లె గ్రామ పంచాయతీ కార్మికుడు సుబ్రహ్మణ్యంకు రాష్ట్రస్థాయి అవార్డు

**బనగానపల్లె, సెప్టెంబర్24,ప్రభాతవార్త:**



బనగానపల్లె గ్రామ పంచాయతీలో పారిశుద్ధ ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ ్యం రాష్ట్రస్థాయి ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడి అవార్డుకు ఎంపికైనట్లు బనగానపల్లె ఎంపిడిఓ శివరామయ్య ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ,పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంలో భాగంగా రూపొందించిన జగనన్న స ్వచ్ఛ సంకల్పం రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు సుబ్రహ్మణ్యం ఎంపికైనట్లు తెలియజేశారు.సోమవారం విజయవాడలోని పంచాయతీరాజ్ కమిషనరేట్ ఆవరణంలో జరిగే అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోనున్నట్లు శివరామయ్య పేర్కొన్నారు.

## బహుజనులందరిని రాజ్యాధికారం వైపు అడుగులు వేసేలా చూడాలి



**హొళగుంద,సెప్టెంబరు 24,ప్రభాతవార్త**

బహుజనులందరిని రాజ్యాధికారం వైపు అడుగులు వేసేవిధంగా చూడాలని సిఎం అడ్వైజర్ ఎం లక్ష్మీనారాయణ,ఐఎఎస్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ బిహెచ్ అనిల్‌కుమార్,కర్ణాటక డిజిపి రవీంద్రనాథ్‌లు అన్నారు. దుర్గాప్రసాద్,వారి బృందం నూతనంగా బహుజన టైమ్స్ టివి చానల్‌ని ప్రారంభించిన సందర్బంగా కర్ణాటకకు చెందిన సిఎం అడ్వైజర్ ఎం లక్ష్మీనారాయణ,ఐఎఎస్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ బిహెచ్ అనిల్‌కుమార్,కర్ణాటక డిజిపి రవీంద్రనాథ్‌ల చేతుల మీదుగా టివిచానల్ లోగోను ఆవిష్కరించారు. బహుజనుల వాయిస్‌ను వినిపించడానికి టివి చానల్‌ను ప్రారంభించిన దుర్గాప్రసాద్,వారి బృందాన్ని వారు అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీకి సంబంధించిన అనేక విషయాలు ఈ చానల్ ద్వారా తెలియజేయాలన్నారు. బహుజనులు పడుతున్న కష్టాలు తెలియక, సమాచారం అందక చాలావరకు నష్టపోతున్నారని ఇలాంటి సమయంలో బహుజన టైమ్స్ పేపరు మరియు టివీ చానల్ సమాచారాన్ని తెలియపరచి బహుజనులలో చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం అధికారులతో బహుజన టైమ్స్ బృందం కొన్ని ప్రత్యేక ఇంటర్వ్యూలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ కాసీం,యాంకర్ ఆదిత్య, బహుజన టైమ్స్ ఆలూరు ఇంచార్జ కురువల్లి ఉదయ్‌కుమార్,ఎడిటర్ ఉదయ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## కూలుద్దాం-ఓట్ల రాజ్యాన్ని సాధిద్దాం



**జూపాడుబంగ్లా,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** నోట్ల రాజ్యాన్ని కూలుద్దాం-ఓట్ల రాజ్యాన్ని సాధిద్దామని బిఎస్పీ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఇన్‌చార్జ్ లాజర్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎల్.స్వాములు పిలుపు నిచ్చారు. ఆదివారం బియస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశాల మేరకు మండలాల్లో ప్రతి ఆదివారం బైకు ర్యాలీలు నిర్వహించాలని పిలుపు మేరకు నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ, మండ్లెం, తర్తూరు గ్రామాలలో రాజు అధ్యక్షతన బైకు ర్యాలీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాజ్యాగం బద్దంగా జరగాల్సిన ఎన్నికలు అందుకు విరుద్దంగా అగ్రకు మనువాద పార్టీల నాయకులు అక్రమంగా సంపాధించిన నోట్లతో పేద ప్రజల ఓట్లను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చి అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారని, డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలకు వ్యతిరకంగా పరిపాలిస్తూ సామాజికంగా ఆర్థికంగా బహుజనులను మరింత వెనుకబాటుకు గురి చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంత్రాలయం,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన మాజీ సిపిఐ మండల కార్యదర్శి యల్లప్ప గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆదివారం వారి కటుంబానిక ఆర్థిక సహాయం అందజేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,రైతుసంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో యల్లప్ప భార్య పార్వతికి రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్బంగా గిడ్డయ్య మాట్లాడుతూ యల్లప్ప 9 సం.లపాటు పార్టీ మండల కార్యదర్శిగా తన విలువైన సేవలను అందించినట్లుచెప్పారు.భవిష్యత్‌లో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్‌యాదవ్,పంపన్నగౌడ్ ,రాజాసాబ్,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు మాలమల్లేశ్వరుడి సన్నిధి



**హొళగుంద,సెప్టెంబరు 24,ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి సన్నిధి భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం,బిల్వార్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహా మంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై నడిచి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. మహిళలు,భక్తులతో దేవరగట్టు కిటకిటలాడింది. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, డిప్యూటీ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

**పత్తికొండ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త**




గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,డిప్యూటీ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏపిఆర్ఎస్ గురుకుల రెసిరెన్షియల్ పాఠశాలలో బియ్యం,నిత్యావసర వస్తువులకు భద్రత లేకపోవడం దారుణమన్నారు. పేదవిద్యార్థులు తినే బియ్యం,నిత్యావసర వస్తువులు బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా అంతంతమాత్రమే ఉన్నాయన్నారు. పాఠశాలలో విద్యార్థులు బాత్‌రూంలు సరిగా లేకపోవడంతో బహిర్భూమికి బయటకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలలో జరిగే అవినీతి,అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్,డిప్యూటీ వార్డెన్‌లపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని చర్చిలో ప్రార్థనలు



**పెద్దకడబూరు,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు త్వరగా జైలునుండి విడుదలై ప్రజల మధ్యకు రావాలని కోరుతూ ఎస్‌సెల్ రాష్ట్ర నాయకులు యేసేబు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక సిఎస్ఐ చర్చినందు పాస్టర్ మనోహర్‌బాబు చేత ప్రత్యేక ప్రార్థనలు చేయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక సిఎం జగన్ కక్ష్య పూరిత ంగా తమనేతను అక్రమంగా అరెస్టుచేసి జైల్లో ఉంచినట్లు విమర్శించారు.చంద్రబాబుకు అంతా మంచే జరగాలని యేసుకృప చూపాలని ప్రార్థనలు చేయించామన్నారు.టిడిపి నాయకులపై వైసిపి నేతలు ఎన్నికుట్రలు చేసినా వచ్చేఎన్నికల్లో అధికారం చేపట్టేది టిడిపి పార్టే అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంజినప్ప,నికోలస్,చిన్నప్ప,స్వామిదాసు,ప్రవీణ్,ప్రభుదాసు,దుబ్బన్న,మైనర్ పాల్గొన్నారు.

## ఈనెల 30 లోపల ఇంటర్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలి

**-ఆర్ఐఓ గురువయ్యశెట్టి**



**నంద్యాల విద్య, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంటర్ చదివే విద్యార్థులు ఈనెల 30 లోపల కళాశాలలో ఫీజు చెల్లించాలని ఆర్ఐఓ గురువయ్యశెట్టి ఆదివారం తెలిపారు. 2023 సంవత్సరంలో ఇంటర్ పరీక్షల్లో అంతకు మునుపు విద్యాసంవత్సరంలో ఇంటర్ చదివి ఫెయిల్ అయిన విద్యార్థులు కూడ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్మీడియేట్ విద్యామండలి బోర్డు ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సువర్ణ అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈనెల 30 లోపల అయా కళాశాలల్లో విద్యార్థులు ఫీజులు చెల్లించాలి. పరీక్ష ఫీజు కట్టిన విద్యార్థులు కళాశాలకు హాజరయి పరీక్షకు సంబంధించిన అయా సబెక్టుల్లో అధ్యాపకులు విద్యార్థులకు విద్యను బోధించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు ఫీజు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించి ఫీజులు చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన కోరారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పాఠశాలలు మూసివేత



**ఆలూరు,సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పాఠశాలలు మూసివేయబడ్డాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదరి్శ నరసింహలు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాలులో ఎస్ఎఫ్ఐ 46వ ప్లీనరీ సమావేశాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప జెండావిష్కరణ చేశారు. ముందుగా విప్లవవీరుడు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం మొట్టమొదటగా అమలు చేసిందన్నారు. సిఎం తన స్వార్థ రాజకీయాల కొరకు మోడీ ఆదేశాలను శిరసావహిస్తూ తూ.చ తప్పకుండ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే 3,4,5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయడం,అంగన్‌వాడి పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 47.7శాతం అక్షరాస్యత ఉందంటే ఎంత వెనుకబడ్డామో తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన పత్తికొండ డివిజన్‌లో 4లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా కేవలం 32వేల ఎకరాలకు మాత్రమే సాగునీరందుతున్నాయని మండిపడ్డారు. సాగు,తాగునీరు లేక రైతులు,వ్యవసాయ కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని వాపోయారు. జిల్లాలో పశ్చిమ ప్రాంతాలలో ప్రతిగ్రామం,పట్టణంలో వలసలు వెళ్లిన వారు పెద్దసంఖ్యలో ఉన్నారన్నారు. 80వేల ఎకరాలకు సాగునీరందించే వేదావతి నది నిధులు లేక మధ్యలోనే ఆగిపోవడం పాలకుల నిర్లక్ష్యమేనని వారు పేర్కొన్నారు. బిజెపి పార్టీకి రాష్ట్రంలోని వైకాపా,టిడిపి, జనసేన జపం చేస్తూ రాష్ట్రప్రజలను మోసం చేస్తునా న్నరన్నారు. వీటిని తిప్పికొట్టేందుకు విద్యార్థులు,యువత ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు షాకీర్, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా,జిల్లా ఉపాధ్యక్షులు శీను,సాయి,సహాయ కార్యదర్శులు అమర్,రవి,పోతురాజు,మండల కార్యదర్శి లక్ష్మినారాయణ,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా,గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప,ఉపాధ్యక్షులు శీను,సాయి,సహాయ కార్యదర్శులు అమర్,రవి,పోతురాజు,మండల కార్యదర్శి లక్ష్మినారాయణ,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా,గోవర్ధన్,వినోద్,గిరి తదితరులు పాల్గొన్నారు.

## 26న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



**నందికొట్కూరు,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 26న చేపట్టిన ఛలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ.జిల్లా అధ్యక్షులు డక్క కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలలోనే విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించాలని, వైకాపా ప్రభుత్వంలో నాలుగు ఏళ్ళుగా సమస్యలు తిష్టవేశాయని, పేదల పక్షాన ఉంటానంటూ సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు చదువుకునే విద్యాలయాలు సమస్యల నిలయాలుగా మారాయని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వలేదని, వసతి గృహాలలో కనీస సౌకర్యాలు కూడ లేవని సమస్యల పరిష్కారానికై చేపట్టి ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు, అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరివర్ధన్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా ధ్వంసం



**వత్తికొండ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాండలో గుట్టుచప్పుడు కాకుండ తయారు చేస్తున్న నాటుసారాను ధ్వంసం చేసినట్లు పత్తికొండ ఎస్ఐ వెంకటే శ్వర్లు తెలిపారు. ఆదివారం ఎస్ఐ వెంకటేశ్వర్లు,సెబ్ సిబ్బందితో కలిసి నాటు సారా స్థావరాలపై దాడులు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నాటుసారా విక్రయించినా,తయారు చేసినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నాటుసారా అమ్మినా,తయారుచేసినా తమకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా వుంచుతామని ఆయన తెలిపారు. ఈయన వెంట పోలీస్ సిబ్బంది వున్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు రూ.10వేలు విరాళం



**హొళగుంద,సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు ఎల్లార్తి గ్రామ ప్రజాసేవకుడు మల్లికార్జున రూ.10వేలను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించిన గొప్ప మహానుభావుడన్నారు. వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే ప్రతిఒక్క దైవ కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. ఈ సందర్బంగా ఎల్లార్తి మల్లికార్జున రూ.10వేలు ఆర్థిక సహాయం చేసినందుకు దైవందిన్నె గ్రామ వాల్మీకి పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాబోవు ఎన్నికల్లో వైకాపా ప్రభంజనం -శిల్పా కార్తీక్

**వెలుగోడు,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికల్లో వైకాపా ప్రభంజనం తథ్యమని నియోజకవర్గం యువ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రజాధనం దోచుకున్నట్లుగా ఆధారాలు ఉండడంతోనే జైలుకెళ్ళాడని, ఎన్ని జిమ్మిక్కులు చేసిన నిజం దాగదని, చంద్రబాబు తనయుడు లోకేష్‌పై కూడ అవినీతికి సంభంధించిన కేసు నమోదు అయిందని ఆయన కూడ అరెస్టు తథ్యమన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పనికిమాలిన యువగళమన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ సినీ ఊహాలోకంలో ఉన్నారని ఆయన ఎన్నిచోట్ల పోటీ చేసిన ఓడిపోవడం తప్ప మరొకటిలేదన్నారు. రాష్ట్రంలో అంధిస్తున్న నవరత్నాలతో ప్రభుత్వంపై ప్రజా విశ్వాసం పెరిగిందన్నారు. రాబోయే ఎన్నికల అనంతరం టిడిపి కనుమరుగు అవుతుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం నుండి అధిష్టానం తన తండ్రికి లేదా తనకి అవకాశం ఇచ్చిన తాము పోటీకి సిద్దమన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా పథకాలు అంధిస్తూ అభివృద్ది చేశారని ఆయన అడుగుజాడలలో నడుస్తామనని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎం.పి.పి.లాలం రమేష్, సర్పంచ్ వేల్పులజైపాల్, జిల్లా కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, ఎన్.రామిరెడ్డి, శంకర్‌నాయక్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి సరైన సాధనం కరాటే సాధన..



**కర్నూలు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ని మించిన సాధనం మరొకటి లేదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలో కరాటే శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరాటే బెల్టు గ్రేడింగ్ మరియు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే బెల్టు గ్రేడింగ్ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టుల ప్రధాన ప్రధానోత్సవంతోపాటు ప్రశంసా పత్రాలను డాక్టర్ శంకర శర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, అంకితభావం పెరిగి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. కరాటే సాధన వల్ల మనిషికి ఆత్మస్థైర్యంతో పాటు ఏకాగ్రత అంకితభావం అలవాటు పడతాయని చెప్పారు. కరాటే సాధన చే యడం వల్ల సుదీర్ఘంగా శ్వా స తీసుకోవడంతో పాటు యోగ, ప్రాణాయామం, శా రీరక శ్రమ, మెడిటేషన్ లాం టి పలు రకాల ఆరోగ్యానికి ఉపయోగపడే అలవాట్లు అలబడతాయని చెప్పారు .ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్లు, డిజిటల్ మీడియా వంటి వాటికి మితిమీరి అలవాటు పడిపోయారని, దీని వల్ల చిన్న వయసులోనే శారీరక ,మానసిక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా చిన్న వయసులోనే ఉబకాయం వంటి సమస్యలు రావడం వల్ల బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయని వివరించారు.

## జగన్ జైల్‌కు వెళ్ళాడని అందరిని జైల్‌కు పంపుతున్నాడు




**నందికొట్కూరు,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** 16 నెలలు జైలులో ఉండి వచ్చిన వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అందరిని జైలుకు పంపాలని కంకణం కట్టుకున్నాడని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం 13వ రోజు టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని పార్టీ నాయకుల అదేశాల మేరకు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సంధర్భంగా పార్టీ పరిశీలకుడు దేవెళ్ళ మురళీ, న్యాయవాది నాగముని, సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణను చూచి జగన్ భయపడి రాష్ట్రంలోని టిడిపి నాయకులను భయభ్రాంతులకు గురి చేసేందుకు కుట్రలు చేస్తున్నాడని అందులో భాగంగానే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టాడని దీంతో టిడిపికి ఇంకా బలం పెరిగిందని, ఇటీవలే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత, మేధావులు, స్వచ్ఛంధంగా చంద్రబాబుకు మద్దతు ఇచ్చారని, 2024లో బాబు అధికారం చేపట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, ఐటిడిపి ముర్తుజావలి, తెలుగుయువత జిల్లా ఎఉపాధ్యాక్షులు మద్దిలేటి, జూపాడుబంగ్లా, మిడుతూరు,మండల కన్వీనర్లు కడియం వేంకటేశ్వర్లు, కాతా రమేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రాజు, రాజన్న, మోహన్, వడ్డెర్ల సంఘం నాయకులు రవీంద్రబాబు, శ్రీను, శంకర్, జమ్ములయ్య, రాంమోహన్‌రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే..మాధవసేవ..



**ఆదోని రూరల్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త**

మానవసేవే..మాధవసేవ..అని పీపుల్స్ అవేర్నెస్ డెవలప్‌మెంట్ సొసైటీ (పిఏడిఎస్) అధ్యక్షులు ఆరెంజ్‌రెడ్డి అన్నారు. పిఏడిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు అక్కడక్కడ అన్నదాన సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన సేవ అనేది చాలా గొప్పదన్నారు. రోడ్డుపై ఎందరో అభాగ్యులు ఆకలితో చనిపోకూడదని పిఏడిఎస్‌ను నిర్మించడం జరిగిందన్నారు. పిఏడిఎస్ ఆధ్వర్యంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి విరాళాలిచ్చే దాతలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలని కోరారు. అలాగే మున్ముందు పేదప్రజల కోసం స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహించి మావంతుగా పేదప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి,కృష్ణ,సుజనా,భీమ్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'భగవద్గీత గ్రంధాలతో అపార జ్ఞానం .."



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** భగవద్గీత గ్రంధాలు చదవడం ద్వారా మనిషికి అపారమైన దైవ జ్ఞానం లభిస్తుందని త్రైతసిద్ధాంత తాడిపత్రి కమిటి అధ్యక్షులు బాలయ్య, గిరిధర్ శ్రీనివాసులు తదితరులు పెర్కొన్నారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో త్రైతసిద్ధాంతం, ఇందూ జ్ఞానవేదిక-ప్రభోధా సేవాసమితి వారి ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆసక్తి కలిగిన భక్తులకు త్రైతసిద్ధాంత భగవద్గీత పుస్తకాలను అందజేశారు. నిజమైన భగవద్గీతను చదివి అనుసరించడం ద్వారా మనిషి దైవ జ్ఞానాన్ని తెలుసుకోగలడని అన్నారు. నిజమైన దైవ జ్ఞానం కలిగినప్పుడే ఆధ్యాత్మికత అంటే ఏమిటీ అన్న విషయం బోధపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ త్రైతసిద్ధాంత భగవద్గీతను చదివి, దేవుడి జ్ఞానం తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పేరుసోముల సురేష్, గంగాధర్, హేమంత్, రామనంద, వీరయ్య, చంద్రుడు, శ్రీదేవి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడీ పోటీలకు ఎంపికైన లక్ష్మాపురం గురుకులం బాలికలు



**పగిడ్యాల, సెప్టంబరు 24,ప్రభాతవార్త :** జిల్లా స్థాయి కబడీ పోటీలకు పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమ ణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య తెలిపారు. అదివారం వారు మాట్లాడుతూ నందికొట్కూరునియోజకవర్గ స్థాయిలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ అండర్ -14 బాలికల కబడీ విభాగం పోటీలలో కొత్తపల్లె బాలికల జట్టుపై లక్ష్మాపురం గురుకులం బాలికల పాఠశాల కబడీ జట్టు విజయం సాధించింది. ప్రతిభను కనబరిచిన బాలికలు కె.శిరీష, యం.సుజాత, ఎ.జ్యోతి, ఎ.మేఘన, ఆర్.ప్రవల్లిక, వై.చంద్రిక, కె.కళా్యణి, జిల్లాస్థాయి కబడీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ప్రతిభను కనబరిచిన బాలికలును ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జలదీక్ష



**ఆదోని రూరల్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఆదివారం జలదీక్ష కార్యక్రమం చేపట్టారు. మండల పరిధిలోని బసాపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎల్‌ఎల్‌సి కాలువలో జలదీక్ష చేపట్టడం జరిగింది. ఈ జలదీక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడుతో పాటు తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు,బసాపురం రామస్వామి,సత్యన్న, లక్ష్మీనారాయణ,బుద్దారెడ్డి,వాల్మీకి వెంకటేష్,తిమ్మప్పలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లు ఏకమై తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. చంద్రబాబును జైలుకు పంపిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. వేలకోట్ల టర్నోవర్ గల ఐటి కంపెనీల సిఈఓలు సైతం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతున్నారన్నారు. ప్రజలందరు చంద్రబాబు వెంటే ఉన్నారన్నారు. సైకో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని ఆయన అన్నారు. 2024లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో హనవాలు భాషా,యువ నాయకులు భూపాల్‌చౌదరి,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,మారుతినాయుడు,ప్రతాప్‌రెడ్డి,వీరేష్,పట్టణ,మండల నాయకులు,కార్యకర్తలు,టిడిపి అనుబంధ సంస్థలు దీక్షలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి



**ఆలూరు,సెప్టెంబరు 24,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల ఉపాధ్యక్షులు షాకీర్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక జ్యోతిబసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థినీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుందన్నారు. సర్టిఫికేట్లు అడిగితే ఇష్టం వచ్చినప్పుడు వస్తారా..అని బెదిరించి పంపుతుందన్నారు. ప్రిన్సిపల్ హోదాలో ఉండి విద్యాబుద్దులు నేర్పించే వ్యక్తి సంస్కారహీనుడుగా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వకుండ నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని అలాగే చూసిచూడనట్లుగా ఉంటున్న యాజమాన్యానికి బుద్ది చెప్పేలా నిబంధనలు పాటించని కారణంగా కళాశాల గుర్తింపు రద్దు చేయాలని సంబంధిత ఉన్నత విద్యామండలి అధికారులను డిమాండ్ చేశారు.

